నేటి దినపత్రిక
సూర్య
17వ వసంతంలోకి...
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 18 డిసెంబర్ 2023
పేజీలు 8

## పవన్ నివాసానికి టీడీపీ అధినేత చంద్రబాబు

### పలు అంశాలపై ఇరువురు చర్చ



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఆదివారం రాత్రి మాదాపూర్‌లోని పవన్ కల్యాణ్ నివాసానికి వెళ్లారు. వచ్చే ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, మేనిఫెస్టో రూపకల్పనపై ఇరువురు నేతలు చర్చిస్తున్నట్టు సమాచారం. ఏపీలో టీడీపీ, జనసేన ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని ఇప్పటికే నిర్ణయించిన విషయం తెలిసిందే.

# ఆరోగ్యశ్రీ

## కొత్త కార్డుల మంజూరు





- వాలంటీర్లకు ప్రభుత్వం తాజా ఆదేశాలు
- ఆరోగ్యశ్రీ పరిమితి రూ.25లక్షలకు పెంపు
- నేడు ప్రారంభించనున్న సీఎం జగన్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఏపీలో ఆరోగ్యశ్రీ అమలులో ప్రభుత్వ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు నూతన కార్డులు మంజూరు 7



# పల్టీకొట్టిన ఆర్టీసీ బస్సు



- రహదారి అధ్వాన్నమే కారణం
- అదృష్టవశాత్తూ ప్రయాణీకులందరూ సురక్షితం
- నలుగురైదుగురికి గాయాలు, మిగిలిన వారికి అతిస్వల్ప గాయాలే
- ప్రయాణికులను బయటకు తీసిన కూలీలు, స్థానిక యువత

వివరాలు 2 లో



## అభివృద్ధి చూసి వైసీపీకి ఓటేయండి

- వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసిన సీఎం జగన్
- ప్రభుత్వ పాలనలో ఉన్నత పదవులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు 17 మందికి మంత్రి పదవి
- జగన్ సిద్ధాంతాలను వివరించేందుకే బస్సు యాత్ర
- సామాన్యుడి జీవితానికి భరోసా కల్పించింది వైసీపీ ప్రభుత్వం
- సామాజిక సాధికార బస్సు సభ వైసీపీ నేతలు

నందిగామ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్: నందిగామ పట్టణంలో సామాజిక సాధికార బస్సు సభ గాంధీ సెంటర్లో భారీ ఎత్తున నిర్వహించారు. ఈ సభలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మిగతా 2లో...

### ఉద్యోగ సమస్యలకు..

## ఐక్య ఉద్యమాలే పరిష్కారం

- ఏ సమస్య ఇంతవరకు పరిష్కరింపబడలేదు
- ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడు ఏ.విద్యాసాగర్



విజయవాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాలు మిగతా 2లో...

## అమరావతి పోరాటానికి నాలుగేళ్లు

- అంతిమ విజయం రైతులదే
- సర్వమత ప్రార్ధనలు చేసిన రైతులు
- రైతులదే అంతిమ విజయం



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని అమరావతి కోసం అమరావతి రైతుల చేస్తున్న పోరాటానికి నాలుగేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆదివారం మండల కేంద్రం తుళ్లూరులో రైతు దీక్షా శిబిరం వద్ద పెద్ద ఎత్తున మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)

## అమరావతి పోరాటానికి నాలుగేళ్లు

అమరావతి రైతులు చేరుకున్నారు వివిధ ప్రాంతాల నుంచి అమరావతి రైతులకు మద్దతుగా రైతులు రైతు ప్రతినిధులు వామపక్ష పార్టీలు రైతులతో కలిసి అమరావతి కోసం అందరం కలిసికట్టుగా పని చేద్దామని అమరావతి సాధనే లక్ష్యంగా ముందుకు వెళ్దామని హామీనిచ్చారు జనసేన తెలుగుదేశం కాంగ్రెస్ సిపిఐ సిపిఎం పార్టీలకు చెందిన నేతలు అమరావతి రైతులకు సంఘీభావాన్ని ప్రకటించి అమరావతికి వెన్నుదన్నుగా నిలుస్తామని అన్నారు రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని రాజధాని చెప్పుకోలేని దుర్భాగ్యపు స్థితిలో ఈ రాష్ట్ర ప్రజల ఉండటం సిగ్గుచేటు అని అని వామపక్ష పార్టీలు చెందిన నేతలు విమర్శించారు అమరావతి రైతులు దున్నపోతుకు వినతి పత్రాన్ని అందించే వినూత్న కార్యక్రమాన్ని రూపొందించారు అమరావతి రైతుల ఆక్రందన ఆవేశం ఆవేదన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కనబడటం లేదని రైతులు ఆగ్రహం వెలిబుచ్చారు అమరావతి ఆరాటం అమరావతి పోరాటం అమరావతి తోనే జగన్మోహన్ రెడ్డి వినాశనం ప్రారంభమవుతుందని రైతు ప్రతినిధులు పేర్కొన్నారు అదేవిధంగా రైతుల కంటతడి పెట్టించిన ఏ ప్రభుత్వము మనుగడ సాధించలేదని శాపం అద్దాలు పెట్టారు 33,000 మంది రైతులు 33 ఎకరాల భూమిని ఇస్తే వారి జీవనోపాధానికి ఇచ్చే కౌలు పరిహారాన్ని కూడా ఇంతవరకు ఇవ్వకపోవడం అమరావతి రైతుల పట్ల ముఖ్యమంత్రి ప్రభుత్వానికి ఉన్న దుర్మార్గపు ఆలోచన పూరితమైనటువంటి విధానాన్ని మహిళా రైతులు దుయ్యబట్టారు ముఖ్యమంత్రి ఒక సైకోల వ్యవహరిస్తున్నారని ఇలాంటి దుర్మార్గపు పాలన మునుపెన్నడు చూడలేదని అమరావతి జేఏసీ నేతలు తెలిపారు రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కి తమ యొక్క సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని వామపక్ష పార్టీ నేతలు పిలుపునిచ్చారు అమరావతికి మద్దతుగా రమణ బృందం గానాలాపన చేశారు అమరావతి ఏకైక రాజధానిగా ఉండాలని సర్వ మత ప్రార్థనలో నిర్వహించారు రూపొందించారు అమరావతి ఏకైక రాజధానిగా నిలుస్తుందని అంతిమ విజయం అమరావతి రైతుల దేనని మహిళా రైతులు జేఏసీ నేతలు దళిత బహుజన నేతలు ముస్లిం మైనార్టీ నేతలు వామపక్ష పార్టీ లు ముక్తకంఠంతో నినాదించారు.

# అభివృద్ధి చూసి వైసీపీకి ఓటేయండి

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి జోగి రమేష్ , ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు తదితరులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను రాజ్యాధికారంలో భాగం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఆశయాలను సాకారం చేస్తూ బడుగు, బలహీన వర్గాలను, అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభుత్వ పాలనలో భాగం చేస్తూ వారికి ఉన్నత పదవులు అవకాశాలు కల్పించిన పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో 25 మంది మంత్రులు ఉంటే 17 మంది మంత్రులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిది అన్నారు. నందిగామలో 4 ఎంపీపీలు ఉంటే 3 ఎంపీపీలుగా ఎస్సీ, బిసి, మైనారిటీలకు ఇచ్చిన పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ది అన్నారు. నందిగామలో 2 మార్కెట్ యార్డ్ చైర్మన్ లను బీసీ, మైనారిటీలకు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావుది, గత తెలుగుదేశం పాలనలో ఒక సామాజిక వర్గం మాత్రమే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులను అలంకరించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చేసిన మేలును మంచిని వివరించేందుకే బస్సు యాత్ర నిర్వహిస్తున్నాం, వారికి ఆత్మగౌరవం కలిగించి సమాజంలో అగ్ర భాగాన నిలిపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతాలను వివరించేందుకే బస్సు యాత్ర అన్నారు.సామాన్యుడి జీవితానికి భరోసా కల్పించిన ప్రభుత్వం వైసిపి అన్నారు. సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదు అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామం, పట్టణంలో ఇల్లు లేని పేద



వారిని గుర్తించి ఆ గ్రామంలోని ఉచితంగా ఇంటి స్థలం అందజేసి ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలకు మరింత లబ్ది చేకూరుస్తూ వారి జీవితానికి ఆర్థిక భరోసా కల్పించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జగనన్న పాలనలోనే సామాన్యులు భరోసాగా జీవిస్తున్నారని పేదలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యాన్ని జగనన్న కల్పించారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ది జరిగేలా జగనన్న సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ప్రజలంతా అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు,సొసైటీ ఛైర్మన్, వార్డు కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ సమస్యలకు.. ఐక్య ఉద్యమాలే పరిష్కారం

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నాయని, ఇంతవరకు ఏ సమస్య పరిష్కరింపబడలేదని, ఐక్య ఉద్యమాలు ద్వారానే సమస్యల పరిష్కారం అవుతాయని ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ పశ్చిమ కృష్ణా శాఖ జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ తెలిపారు. ఆదివారం ఉదయం విజయవాడ గాంధీ నగర్‌లోని ఎన్జీవో హోంలో జరిగిన ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ కార్యవర్గ సమావేశంలో జిల్లా అన్ని మండలాల నుంచి వచ్చిన కార్యవర్గ సభ్యులు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్స్ కు సంబంధించిన పీఆర్సీ బకాయిలు, డీఏ బకాయిలు, నూతన వేతన సవరణ, ఐఆర్ మంజూరు వంటి అంశాలు కొన్ని సంవత్సరాలుగా పరిష్కారానికి నోచుకోలేదని, రాష్ట్ర ప్రభుత్వం దఫ దఫాలుగా గడువు విధించినప్పటికీ, చిట్టి చివరిగా 30 సెప్టెంబర్ లోపు సమస్యలన్నీ పరిష్కరిస్తామని క్యాబినెట్ సభ కమిటీలో ప్రకటించినప్పటికీ ఇంతవరకు ఒక్క సమస్య కూడా పరిష్కారం కాలేదని, సమస్యలు పరిష్కారం కానిపక్షంలో వీటన్నిటినీ రాష్ట్ర నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కరించుకోగలమని విద్యాసాగర్ తెలిపారు. గత మూడు సంవత్సరాలుగా ఉద్యోగులకు సరెండర్ లీవులు బిల్లులు మంజూరు చేయలేదని, ఇటువంటి పరిస్థితి ముందు ఎన్నడు చూడలేదని, ఉద్యోగులు




దాచుకున్న జీపీఎఫ్ ఖాతాలలో నుంచి పెట్టుకున్న రుణాలు మంజూరు చేయటం లేదని, దీనివల్ల ఉద్యోగుల పెళ్లిళ్లు ఆరోగ్య సమస్యల మీద తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ప్రభుత్వం భాగస్వామ్యం లేనప్పటికీ ఉద్యోగులు దాచుకున్న డబ్బును కూడా మంజూరు చేయకపోవడం శోచనీయమని, ఉద్యోగుల ఇన్సూరెన్స్ బకాయిలను కూడా ఇంతవరకు విడుదల చేయడం లేదని, సంగం రాష్ట్ర కార్యవర్గం దృష్టికి ఈ విషయాలన్నీ తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారం పై దృష్టి సారించాలని వివిధ డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన ఎన్జీవో నాయకులు జిల్లా నాయకత్వానికి తెలియజేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే జిల్లా నుంచి ఉద్యమానికి అందరూ సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లా కార్యదర్శి ఎం డి ఇక్బాల్ మాట్లాడుతూ హెల్త్ కార్డుల అంశంలో ఉద్యోగుల కంట్రిబ్యూషన్ మూడు రెట్లు పెంచినప్పటికీ వైద్య సేవలు సరిగా అందటం లేదని తెలిపారు. సంఘ పత్రిక అయిన ఎన్జీవో సమాచారానికి చందాదారులుగా ప్రతి ఒక్క ఉద్యోగిని జాయిన్ చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం ప్రారంభానికి ముందు నిన్న రోడ్డు ప్రమాదంలో మరణించిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ, మాజీ జెఏసి నాయకుడు అయిన షేక్ సాబ్జీ మృతికి సంతాపం పాటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. షేక్ సాబ్జీ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఉద్యమంలో మరువలేని పాత్ర పోషించారని, ఉపాధ్యాయ లోకానికి ఇది తీరని లోటని సమావేశం అభిప్రాయపడింది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తానన్న ప్రభుత్వం, ఇంతవరకు కాంట్రిబ్యూషన్ రద్దు చేయకపోగా, ఉద్యోగులు కడుతున్న కంట్రిబ్యూషన్ను కూడా సరిగా జమ చేయడం లేదని, ఏది ఏమైనప్పటికీ సిపిఎస్ రద్దుచేసి %శీఘ్రం% పునరుద్ధరించాలని కోరారు. మాట మీద నిలబడి సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరణకు అసెంబ్లీలో నిర్ణయం తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం నిర్ణయానికి సమావేశం హర్షం వ్యక్తం చేసింది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకై ఉద్యోగులకు గ్రీడ్సన్ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది. అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను కూడా ప్రభుత్వం చర్చల ద్వారా పరిష్కారం చేయాలని సమావేశం నిర్ణయించింది. అంగన్వాడీ ఉద్యోగుల విధుల్లోకి, సచివాలయ సిబ్బందిని ఉపయోగించటం సరికాదని, సామరస్య పూర్వకమైన వాతావరణంలో సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా ఎన్జీవో నాయకులు ఎం.రాజబాబు, బీవీ రమణ, నాగేంద్ర రావు కె శివ లీల, గోపాలకృష్ణమూర్తి, డి.విశ్వనాథ్, విజయవాడ నగర శాఖ అధ్యక్ష కార్యదర్శులు సి హెచ్ కె.సంపత్ కుమార్, వివిధ తాలూకా యూనిట్ వివిధ శాఖల ఉద్యోగ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# పల్టీకొట్టిన ఆర్టీసీ బస్సు

- రహదారి అధ్వాన్నమే కారణం
- అదృష్టవశాత్తూ ప్రయాణీకులందరూ సురక్షితం
- నలుగురైదుగురికి గాయాలు, మిగిలిన వారికి అతిస్వల్ప గాయాలే
- ప్రయాణికులను బయటకు తీసిన కూలీలు, స్థానిక యువత



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి నడకుదురు ప్రధాన రహదారిపై కరకట్టమీదుగా విజయవాడ వెళ్లాల్సిన అవనిగడ్డ ఆర్టీసీ డిపో బస్సు (కరకట్ట ఎక్స్‌ప్రెస్ ఏపీ 16జడ్ 0144) చల్లపల్లి మండలం మేకావారిపాలెం వద్ద అదుపుతప్పి మురుగుబోదెలోకి దూసుకువెళ్లి పల్టీ కొట్టింది. అదృష్టవశాత్తూ బస్సులో ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. నలుగురైదుగురికి మాత్రం గాయాలు కాగా, మిగిలిన వారందరూ అతిస్వల్ప గాయాలతో క్షేమంగా నిలిచారు. బస్సులో 44 మంది పెద్దలు ఉండగా, చిన్న పిల్లలు సైతం ఉన్నారు. అవనిగడ్డ నుంచి బయలుదేరిన కరకట్ట ఎక్స్ ప్రెస్ ఆదివారం ఉదయం సుమారు పది గంటలు దాటిన తర్వాత చల్లపల్లి బస్టాండ్ నుంచీ వెళ్లింది. నడకుదురు రోడ్డులో వెళుతున్న బస్సు లంకతోట అడ్డరోడ్డు దాటిన తర్వాత రహదారి ఎత్తు పల్లాలుగా ప్రమాకరంగా ఉండటంతో ఆ ప్రదేశంలో అదుపుతప్పింది. డ్రైవర్ బ్రేకు వేసి అదుపుచేస్తూ ఎడమవైపుకు తిప్పే ప్రయత్నం చేసినప్పటికీ కంట్రోల్ అవక కుడివైపుకు దూసుకువెళ్లి మురుగుబోదెలోకి పల్టీకొట్టింది. బస్సు బోదెలోకి పల్టీకొట్టడంతో ప్రయాణికులు ఆందోళనతో కేకలు వేయగా, సమీప పొలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలు, స్థానిక యువత పరుగులు పెట్టి సంఘటనా ప్రదేశానికి చేరుకుని ప్రయాణికులను బయటకు తీశారు. బస్సు డోరు ఉండగా, వెనుక అద్దం పగలకొట్టి ఇరువైపుల నుంచీ ప్రయాణికులను బయటకు తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న చల్లపల్లి సీఐ సిహెచ్.నాగప్రసాద్, ఎస్ఐ సిహెచ్. చిన్నబాబులు హుటాహుటిన సంఘటనా ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. టీడీపీ నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, గుత్తికొండ వంశీకృష్ణ, రాజులపాటి సురేష్, రైతులు ప్రయాణికులకు సహాయపడ్డారు. అదృష్టవశాత్తూ సురక్షితంగానే..... ప్రయాణికులందరూ క్షేమంగా బయటపడ్డారనే చెప్పవచ్చు. మోపిదేవికి చెందిన కోసూరి శివరామకృష్ణ, సాలిపేటకు చెందిన జొన్నాబత్తుల కమల, గన్నవరం మండలానికి చెందిన జొన్నలగడ్డజ్యోత్స్న, మరో ఒకరిద్దరికి గాయాలు కాగా, మిగిలిన వారు బస్సు పల్టీకొట్టిన సమయంలో కుదుపులు, బోదెలోకి పడిన సమయంలో బస్సులో గుద్దుకోవటం కారణంగా చిన్నచిన్న దెబ్బలు, ఒళ్లు నొప్పులతో బయటపడ్డారు. గాయపడిన వారిని 108 అంబులెన్సే చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్సల కోసం వారిని మచిలీపట్నం పంపారు. చిన్న వయసు నుంచీ వృద్ధుల వరకూ అన్నివయస్కుల వారూ బస్సులో ఉన్నప్పటికీ ప్రాణాపాయ స్థితి లేకుండా



బయటపడటంతో ఊపిరిపీల్చుకున్నారు. అత్యంత ప్రమాదకరంగా రహదారి లంకతోట రోడ్డు దాటిన తర్వాత సుమారు 20గజాల రహదారి అత్యంత ప్రమాదకరంగా మారింది. రహదారి ఎత్తూ పల్లాలుగా మారి ప్రమాదకరంగా తయారైంది. నిత్యం వందలాది టిప్పర్లు పరిమితికి మించి లోడులతో ఇసుక, బుసుక తరలిస్తుండటంతో రహదారి తక్కువ కాలంలోనే దెబ్బతింది. గతంలో ఏనాడూ ఈ తరహాలో రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా మారలేదని వాహనదారులు వాపోతున్నారు. రోడ్డు గోతుల్లా మారటంతో బస్సు అదుపుతప్పిందనీ, బ్రేకు వేసి కంట్రోల్ చేస్తూ ఎడమవైపుకు తిప్పే ప్రయత్నం చేసినా కుడివైపుకు వెళ్లిపోయి నిదానంగా బోదెలోకి వెళ్లి పడిపోయిందని డ్రైవర్ పోతురాజు తెలిపారు. కొత్తగా వేసిన రోడ్డుపై ఈ తరహా గోతులు ప్రమాదకరంగా మారాయని బస్సులో ప్రయాణించి సురక్షితంగా బయటపడిన మద్ది వెంకట శ్రీనివాసరావు వాపోయారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్బాబు, ఆర్టీసీ డీఎం కె. హనుమంతరావు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, టీడీపీ నేతలు సంఘటనా ప్రదేశాన్ని సందర్శించి, ఆసుపత్రిలో బాధితులను పరామర్శించారు. బస్సు కండీషన్లో ఉందనీ, గోతుల కారణంగా అదుపుతప్పినట్లు డ్రైవర్ చెప్పారని డీఎం తెలిపారు.

# విద్యాశాఖలో పనిచేసే సిబ్బంది న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



**గుడివాడ, మేజర్ న్యూస్:** సర్వశిక్ష అభియాన్ ద్వారా కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ పద్ధతిలో విద్యాశాఖలో 15, 20ఏళ్లుగా పనిచేస్తున్నా సిబ్బంది న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించి తీరాలని సీపీఎం జిల్లా కార్యదర్శి టి తాతయ్య డిమాండ్ చేశారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్(ఎస్టీయూ) గుడివాడ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎస్ఎస్ఏ కింద పనిచేస్తున్న సిబ్బంది న్యాయంగా 16 డిమాండ్లను ప్రభుత్వానికి విన్నవించారని అవన్నీ పరిష్కరించ దగ్గవేనన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు చేపట్టి జీతాలను కూడా సకాలంలో ఇవ్వకుండా ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయించుకుంటే ఎలాగని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ సర్వశిక్ష అభియాన్ నడపబడు తుందన్నారు. సిబ్బంది డిమాండ్ల సాధనకు రెండు ప్రభుత్వాలూ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు కూడా ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఎంవీఎస్ఎన్ ప్రసాద్, జిల్లా అదనపు కార్యదర్శి కేవీ సత్యన్నారాయణలు ఎస్ఎస్ఏ సిబ్బందికి మినిమం టైంస్కేల్ అమలు చెయ్యాలని, 1వ తేదీనే జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వాలు ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న వారిని పస్తులు ఉంచడం సిగ్గుచేటన్నారు. వీరి పోరాటానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతుగా నిలుస్తాయని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గుడివాడ నాయకులు గూడపాటి ప్రకాష్ బాబు, డి రామకృష్ణ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నాయకులు మణికంత, బాల రమణకుమారి, వెంకటేష్, గోపీ కృష్ణ, బాపూజీరావు, ఇస్సాక్, లక్ష్మీ ప్రసన్న, నాగలక్ష్మి, నీరజ, రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నిరంకుశ వైఖరికి మూల్యం తప్పదు

**నందిగామ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్:** అంగన్వాడి సమస్యల పరిష్కరించాలని నందిగామ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్టు గౌరవ అధ్యక్షులు కె.గోపాల్ మాట్లాడుతూ ఆరవ రోజు అంగన్వాడి వర్కర్లు సమ్మె రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతుంది. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి చర్చల్లో అంగన్వాడీ కేంద్రాలు తాళాలు పగలగొట్టమని మేమేమీ చెప్పలేదని మంత్రులు అధికారులు చెబుతున్నారు. మీరు సరైన పద్ధతి గనక అంగన్వాడీలు పట్ల వ్యవహరించకపోతే ఎన్నికల్లో మీకు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చందర్లపాడు మండల కార్యదర్శి వి.ఏసోబు, అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ప్రాజెక్టు కార్యదర్శి కె.సరళ, సుజాత వేణు కూమారి, వెంకట్రావమ్మ, పిచ్చిమ్మ, కాత్యాయని, రాణి, వాసవి వనిత తదితరులు పాల్గొన్నారు.

## ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న సౌమ్య



**నందిగామ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్:** మండలంలోని చందాపురం ఆంజనేయస్వామి దేవాలయంలో ఆదివారం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు కొంగర నరేంద్ర, అయ్యప్ప స్వాముల ఇరుముడి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమేళనంలో జడ్పీటీసీ మందా జక్రి



**జి.కొండూరు, మేజర్ న్యూస్ :** జి. కొండూరు గ్రామం లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం పులిపాక ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జడ్పిటిసి మందా జక్రదరరావు (జక్రి) మాట్లాడుతూ మాదిగలు అందరు ఐక్యంగా ఉండాలని ప్రతి మాదిగ కుటుంబం తమ పిల్లలను ఉన్నతమైన చదువులు చదివించాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, ప్రతి ఒక్కరు ఆత్మ గౌరవన్ని కాపాడుకొంటూ, రాజ్యాధికారం దిసాగా పరిపాలనలో అవకాశాలను అంది పుచ్చుకోవాలని ఈ సందర్భంగా తెలియజేసినారుఈ కార్యక్రమం లో మాదిగ ప్రజా ప్రతినిధులు అధికారులు, మాదిగ మేధావులు,, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## జిల్లా ఎస్పీకి డీజీపీ కమాండేషన్ డిస్క్ అవార్డు

### ఎస్పీకి జిల్లాలోని అధికారులు, సిబ్బంది అభినందనలు

### రాష్ట్ర డిజిపి నుంచి ప్రత్యేక ప్రశంసలు అందుకున్న ఎస్పీ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జాషువా రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా డిజిపి కమాండేషన్ డిస్క్ అవార్డును అందుకున్నారు. శనివారం విజయవాడలో జరిగిన కార్యక్రమంలో డిజిపి చేతుల మీదుగా ఎస్పీ అవార్డును అందుకున్నారు. అవార్డు అందుకున్న ఎస్పీకి డీజీపీ ప్రత్యేక ప్రశంసలు. ఎస్పీని జిల్లా పోలీస్ సిబ్బంది అభినందనలతో ముంచెత్తారు.

## 20న యువగళం పాదయాత్ర ముగింపు సభ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** యువనాయకుడు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ నెల 20 తారీఖున విజయనగరం జిల్లా,నెల్లిమర్ల నియోజకవర్గం, భోగాపురం మండలం, పొలిపల్లి గ్రామంలో ముగింపు సభ నిర్వహించనున్నారు అని తెలుగుదేశం పార్టీ మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు తెలిపారు. కావున ఈ ముగింపు సభకు రాష్ట్ర నలుమూలల ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలనీ కొనకళ్ళ నారాయణరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ పాల్గొన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** కృష్ణా జిల్లా మచిలీపట్నం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నేడు ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి. రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా శాఖల ఉన్నతాధికారులు స్పందన కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. డివిజన్, మండల స్థాయిలోనూ స్పందన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజలు తమ అర్జీలను మండల, డివిజన్ స్థాయిలోనూ సమర్పించ వచ్చునని కలెక్టర్ పి. రాజా బాబు పేర్కొన్నారు

## నేత్రానందంగా స్వామి వారి శాంతి కళ్యాణం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్వామి వారి శాంతి కళ్యాణాన్ని నేత్రానందంగా నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని ఆలయ అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామి వారి శాంతి కళ్యాణం వేదమంత్రోఛ్చారణల నడుమ భక్తుల నేత్రానందంగా శాంతి కళ్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారి శాంతి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## ఇసుజు ఐ-కేర్ శీతాకాల శిబిరం ప్రారంభం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఇసుజు మోటర్స్ ఇండియా, తమ వార్షిక ఇసుజు ఐ-కేర్ వింటర్ సర్వీస్ క్యాంప్ను ప్రారంభించినట్లు వెల్లడించింది. ఇది ఇసుజు డి-మాక్స్ పికప్, ఎస్యూవీల శ్రేణిలో కస్టమర్లకు ఆకర్షణీయమైన ప్రయోజనాలను, నివారణ నిర్వహణ తనిఖీలను అందిస్తుంది. ఇసుజు సర్వీస్ 'కేరింగ్ నెవర్ స్టాప్స్', ఈ శీతాకాలంలో ఇసుజు కస్టమర్లకు చురుకైన సేవ, యాజమాన్య అనుభవాన్ని అందించాలనే నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది. ఇసుజు కేర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే ఈ శీతాకాలపు శిబిరం అన్ని ఇసుజు అధీకృత డీలర్ సర్వీస్ అవుట్లెట్లలో ఈ నెల 18 నుండి 23 వరకు నిర్వహించబడుతుంది. ఈ కాలంలో, కస్టమర్లు తమ వాహనాలకు ప్రత్యేక ఆఫర్లు, ప్రయోజనాలను కూడా పొందవచ్చు.

## చదవడం మాకిష్టం



**విజయవాడ, మేజర్ న్యూస్:** ఠాగూర్ స్మారక గ్రంథాలయం గవర్నర్ పేట, విజయవాడలో సరస్వతి సామ్రాజ్యం అధ్యక్షతన ఉమ్మడి కృష్ణాజిల్లా చైర్ పర్సన్ జమలా పూర్ణమ్మ ఆధ్వర్యంలో గ్రంథాలయాధికారిణి నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ప్రతీ ఆదివారం ఉదయం నిర్వహించే చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహణ జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, కథలు చెప్పించడం జరిగినది. చైర్ పర్సన్ వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్య పుస్తకాలతో పాటు గ్రంథాలయం లో గల నీతి కథలు, సాహిత్యం, మహనీయుల జీవిత చరిత్రలు, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు తదితర పుస్తకాలు ద్వారా విజ్ఞానం పొందాలని అభిలషించారు. కూచిపూడి నాట్య శిక్షణ కార్యక్రమంలో భాగంగా శర్మతో నాట్య కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాదికారి కె.రమా దేవి, సిబ్బంది వై. ధనలక్ష్మి ఈ జి యస్ వి కుమార్, ఫణి బాబు, పాల్గొన్నారు.

## అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవు

### రౌడీ షీటర్లకు పట్టణ సీఐ ఇంద్ర శ్రీనివాస్ హెచ్చరిక



**గుడివాడ, మేజర్ న్యూస్:** పట్టణంలో అల్లర్లు, గొడవలు వంటివి సృష్టించి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలకు వెనుకాడే ప్రసక్తి లేదని పట్టణ సీఐ ఇంద్ర శ్రీనివాస్ హెచ్చరించారు. 1టౌన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఆదివారం ఆయన కౌన్సిలింగ్ ఇచ్చారు. భాద్యతగా జీవిస్తూ భార్యా, పిల్లలకు దగ్గరగా ఉంది, సేవా దృక్పథంతో మెలగాలని సూచించారు.

## ఐవీఎం సురేష్ సేవలు ప్రశంసనీయం

### చల్లపల్లి సీఐ నాగప్రసాద్




**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ సేవలు ప్రశంసనీయమని చల్లపల్లి సీఐ సీహెచ్ నాగప్రసాద్ అన్నారు. ఆదివారం సాయంత్రం చల్లపల్లిలోని రెండు మురికివాడల్లో జీవిస్తున్న 90 నిరుపేద ఎస్టీ కుటుంబాల వారికి రూ.3లక్షలు వ్యయంతో నూతన వస్త్రాలు, నిత్యావసర సరుకులు అందచేశారు. ఐవీఎం ద్వారా విస్తృత సేవ చేస్తున్న డాక్టర్ వేములపల్లి సురేష్ - రోజా దంపతులు ఆదర్శనీయులు అన్నారు. దశాబ్దాలుగా సమాజ సేవ చేస్తున్న ఐవీఎం సేవలు నిరుపేద ఎస్టీలకు వరం అన్నారు.

# విజయవంతంగా సామాజిక సాధికార బస్సు యాత్ర







## పట్టణ పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా మహిళల ప్రదర్శన

## రిక్షాల పై ఫ్లెక్సీల ర్యాలీ భారీ బాణా సంచాలతో మార్మోగిన పట్టణం

నందిగామ, డిసెంబర్ 17, మేజర్ న్యూస్: నందిగామ పట్టణంలో సామాజిక సాధికార బస్సు యాత్ర ర్యాలీ భారీ ఎత్తున నిర్వహించారు. పట్టణ శివారు వై జంక్షన్ నుండి రైతు పేట ఎన్టీఆర్ రోడ్డు మీదగా గాంధీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ముస్లిం చైతన్య వేదిక అధ్యక్షులు దుబాయ్ కరీముల్లా, కౌన్సిలర్ యాకూబ్ ఆలి ఆధ్వర్యంలో రిక్షాల పై ఫ్లెక్సీల ర్యాలీ, మహిళల ప్రదర్శన, బైక్ ర్యాలీ పురవీధుల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భారీ బాణాసంచాతో పట్టణం మారుమోగింది.నందిగామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సామాజిక సాధికార బస్సు యాత్రపై ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్యేలు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, ఎంపీ ఆళ్ల అయోధ్యరామిరెడ్డి,మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు తదితరులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను రాజ్యాధికారంలో భాగం చేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,జ్యోతిరావు పూలే ఆశయాలను సాకారం చేస్తూ బడుగు, బలహీన వర్గాలను, అట్టడుగు, వెనుకబడిన వర్గాలను ప్రభుత్వ పాలనలో బాదం చేస్తూ వారికి ఉన్నత పదవులు అవకాశాలు కల్పించిన పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నారు.రాష్ట్ర మంత్రివర్గంలో 25 మంది మంత్రులు ఉంటే.. 17 ముందు మంత్రులను ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిది.. నందిగామలో 4 ఎంపీపీలు ఉంటే 3 ఎంపీపీలుగా ఎస్సీ, బిసి, మైనారిటీలకు ఇచ్చిన పార్టీ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ది అన్నారు.నందిగామలో 2 మార్కెట్ యార్డ్ చైర్మన్ లను బీసీ, మైనారిటీలకు ఇచ్చిన ఘనత ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ది,గత తెలుగుదేశం పాలనలో ఒక సామాజిక వర్గం మాత్రమే మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవులను అలంకరించారు.ఎస్టి, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చేసిన మేలును మంచిని వివరించేందుకే బస్సు యాత్ర నిర్వహిస్తున్నాం,వారికి ఆత్మగౌరవం



కలిగించి సమాజంలో అగ్ర భాగాన నిలిపిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సిద్ధాంతాలను వివరించేందుకే బస్సు యాత్ర అన్నారు సామాన్యుడి జీవితానికి భరోసా కల్పించిన ప్రభుత్వం వైసిపి అన్నారు.సొంత ఇల్లు లేని పేదవాడు ఉండకూడదు అనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి గ్రామం,పట్టణంలో ఇల్లు లేని పేదవారిని గుర్తించి ఆ గ్రామంలోని ఉచితంగా ఇంటి స్థలం అందజేసి.. ఇల్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం కూడా అందజేస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా వైయస్ జగన్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా పేదలకు మరింత లబ్ధి చేకూరుస్తూ వారి జీవితానికి ఆర్థిక భరోసా కల్పించి వారు ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. జగనన్న పాలనలోనే సామాన్యులు భరోసాగా జీవిస్తున్నారని పేదలకు ఏ కష్టం వచ్చినా ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యాన్ని జగనన్న కల్పించారని తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగేలా జగనన్న సంక్షేమ పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారని.. మంచి చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు ప్రజలంతా అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో ఘన విజయాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ లు, జడ్పిటిసిలు, ఎంపీపీలు,సొసైటీ ఛైర్మన్, వార్డు కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ప్రత్యేక చొరవతో కార్మికులకు బస్సు సౌకర్యం

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ప్రత్యేక చొరవతో కార్మికులకు బస్సు సౌకర్యం ఏర్పాటై రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయి. హనుమాన్ జంక్షన్ నుండి మల్లావల్లి మాడల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్లోకి వెళ్లేందుకు కార్మికులు చాలా ఇబ్బందులు పడేవారు. బస్సులు లేక నానా అవస్థలు పడి ఆటోలో వెళ్లాల్సి వచ్చేది. ఈ విషయం ఇటీవల జరిగిన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక ఎగుమతుల కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి వచ్చింది. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ఆ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయాలని సంబంధిత ఆర్టీసీ అధికారులకు సూచించారు. దీంతో గత శనివారం నుండి హనుమాన్ జంక్షన్ నుండి మల్లావల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్ కు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేశారు. ఆ బస్సు ఉదయం రెండు ట్రిప్పులు సాయంత్రం రెండు ట్రిప్పులు నడుస్తోంది. అవసరాన్ని బట్టి ట్రిప్పులను, బస్సులను పెంచేందుకు ఆర్టీసీ సిద్ధంగా ఉంది. తమ విజ్ఞప్తి మేరకు బస్సు ఏర్పాటు చేసి తమ ఇబ్బందులను తొలగించినందుకు ఆ కార్మికులు జిల్లా కలెక్టర్ కు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## గంగానమ్మ గుడికి వంట పాత్రలు బహుకరణ



**మచిలీపట్నం, మేజర్న్యూస్ :** మచిలీపట్నం రేవతి సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ గంగానమ్మ తల్లి దేవాలయంలో ప్రతి నెల పౌర్ణమికి, మాస శివరాత్రికి జరుగు అన్న సమారాధన కార్యక్రమం నిమిత్తం వంటకు కావలసిన వంట సామాగ్రి దేవన బోయిన రాము వారి కుటుంబ సభ్యులు అందరూ షుమారు 40 వేల రూపాయల ఖరీదు చేసే వంట పాత్రలు డబల్ గ్యాస్ పొయ్యి సెట్లు, దేవాలయం నిర్వాహకులు అయినాల లక్ష్మణరావు కి అందజేశారు. ఈ కార్యక్రమంలో అయినాల లక్ష్మణరావు, దేవన బోయిన శ్రీనివాస్, మాదిరెడ్డి అంజిబాబు, దేవబోయిన వెంకట్ నారాయణ, పిన్నింటి శ్రీను, మాదిరెడ్డి లక్ష్మణరావు, కొర్రపాటి శ్రీనివాస్, కోకా మహేష్, సూరతు జగన్నాథ రావు, రవి రాజా తదితరలు పాల్గొన్నారు.

## పెన్షను ఉద్యోగికి ప్రాథమిక హక్కు. విశ్రాంతి అధ్యాపకులు గన్నే వెంకట్రావు

**గన్నవరం, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ :** ప్రతి ఉద్యోగికి పెన్షన్ ప్రాథమిక హక్కు అని విశ్రాంతి అధ్యాపకులు గన్నే వెంకట్రారావు అన్నారు. ఆదివారం పెన్షనర్ డే సందర్భంగా బుధవారం రోడ్డులో ఏ పి రిటర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో గన్నవరం సబ్ ట్రెజరీ యూనిట్ సర్వసభ సమావేశం అధ్యక్షులు అవుటపల్లి మోహనరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ ఉద్యోగి పెన్షన్ దయ ధర్మం కాదు అన్నారు. ఉద్యోగి పెన్షన్ తీసివేసే హక్కు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు లేదని అన్నారు. ఉద్యోగి తన సర్వీసు లో కాలంలో దాచుకున్న ధనం అన్నారు. పెన్షనర్ల గౌరవంగా జీవించేటట్లు చూడటం ప్రభుత్వం విధి అన్నారు. అధ్యక్షులు అవుటపల్లి మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల తరుపున నగారా పోరాట ఫలితమే పెన్షన్ సాధించుకున్నామని అన్నారు. పెన్షనర్ల కు 1వ తారీఖున పెన్షన్ చెలించాలని డిమెండ్ చేశారు. పెన్షనర్ల ఎక్కువ శాతం అనారోగ్యం ఉన్నారని ఆసుపత్రికి వెళ్ళాలి అంటే పెన్షన్ ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థి. ఏర్పాడిందని విమర్శించారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కొత్త జి ఓలు తీసుకొస్తున్నాయని, వాటిని ఎదుర్కొంటాని భవిషత్ లో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఆరుగురికి 75




సంవత్సరాలు నిండిన పెన్షన్లకు డి ఎస్ ప్రకాశరావు, పి ప్రభాకరరావు, వడ్డీ రాజేశ్వరి, కె రామచంద్రావు, సిహెచ్ ఆదాం, దానవలి నాగేశ్వరవు సాలువలతో సన్మానించి చేతి కర్ర అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఓ కిలారి నాగరాజు ప్రభాకర్ చౌదరి, సూరగని వెంకటేశ్వరవు, కార్యదర్శి వల్లి పెన్షనర్ల పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన ధనుర్మాస ఉత్సవాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలో ధనుర్మాస పూజలు వైష్ణావాలయాల్లో ఆదివారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. వైష్ణావాలయ అర్చకులు ఈ సందర్భంగా ధనుర్మాస ఉత్సవ ప్రత్యేకతను వివరించారు.. ఈ మాసం మహా విష్ణువుకి అత్యంత ప్రీతికరమైన మాసమని ధనుర్మాసమంతా విష్ణుపారాయణాలతో దేవాలయాలు మారుమ్రోగుతాయని మార్గశిర మాసంలోనే ధనుర్మాసం జరుగుతుందన్నారు. మాసాల్లో మార్గశిరాన్ని నేనే అని విష్ణుమూర్తి స్వయంగా చెప్పుకున్నారంటే ఈ మాసానికి ఉన్న విశిష్టత అర్థం అవుతుందని, మార్గశిరం విశిష్టత మార్గశిరం అంటే మార్గాలలో శ్రేష్టమైనది అని అర్థం. మార్గంలో సాధనం అనగా ఉపాయాల్లో గొప్పది. మార్గం అనగా కర్మయోగం, భక్తి యోగం, జ్ఞాన యోగం, కార్తికేయుడు, ఖాలభౌరవుడు, దత్తత్రేయుడితో పాటు భగవత్ గీత అవతరించింది కూడా ఈ మాసమే కావడం విశేషం. మార్గశిర మాసం శ్రీ కృష్ణ తత్వానికి ప్రతీకగా నిలుస్తుందని, ఈ మాసంలో లక్ష్మీదేవిని నారాయుడిని తులసితో పూజిస్తే సకల సంపదలు కలుగుతాయని, శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. ధనుర్మాస విశిష్టత మార్గశిర మాసంలో ధనురాశిలోకి సూర్యుడు ప్రవేశించి మకరరాశిలో జరిగే కాలాన్ని ధనుర్మాసం అంటారు. విష్ణువుకు ప్రీతిపాత్రమైన ధనుర్మాస ఉత్సవాన్ని వైష్ణువులు ఎంతో పవిత్ర మాసంగా భావిస్తున్నారు. డిసెంబర్ 17 వ తేది నుండి జనవరి 14 వ తేది గోదాదేవి కళ్యాణంతో ముగుస్తుందన్నారు. ధనుర్మాసం మొత్తం ఆధ్యాత్మికతతో ముడిపడి ఉంటుందని, తెలుగు సంస్కృతిలో ధనుర్మాసం ఒక భాగం అని, నెల పాటు వైష్ణవ ఆలయాల్లో విశిష్ట పూజలు నిర్వహించి తిరుప్పావై పఠనం, గోదాకళ్యాణం, అండాలమ్మ పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ 30 రోజులు తిరుమలలో





వెంకటేశ్వర స్వామి వారికి సుప్రభాతం బదులుగా తిరుప్పావై పటిస్తారంటే ఈ మాసానికి ఎంత పవిత్ర ఉందో తెలుసుకోవచ్చన్నారు. జరిగే ఆగమ శాస్త్ర కైంకరయాలలో ఆచార వ్యవహారాలు, సాంప్రదాయాలు కలిసిన అంశాల్లో ధనుర్మాసం ఒకటని, ఈ మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతో పాటు దరిద్రం దూరమవుతుందని భక్తుల నమ్మకం. గోధా దేవి ఆవిర్భావం రోజుకి ఒక పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలు పాడి గోధా దేవి ఆ రంగనాధునిలో ఐక్యమై పోయింది. ఉత్తర ద్వార దర్శన భాగ్యం పరమపవిత్రమైన ధనుర్మాసంలో ప్రత్యేకమైన రోజు ముక్కోటి ఏకాదశి. ఈ రోజునే అన్ని వైష్ణావాలాయాల్లో ఉత్తర ధ్వార దర్శనం ఉంటుంది. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న వారికి పునర్జన్మ ఉండదని పురానాలు చెబుతున్నాయి. ఈ మాసంలో నెల రోజుల పాటు బ్రహ్మ ముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులగుట తథ్యం అని, శాస్త్ర ప్రవచనం తెలుపుతుందన్నారు.

# జగనన్న సంక్షేమతోనే పేదరిక నిర్మూలన సాధ్యం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఎన్నికల మ్యానిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి అని ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలతోనే రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ పేర్కొన్నారు. జనం కలలను, ఆశలను తన ఆశయాలుగా స్వీకరించి, రాష్ట్ర చరిత్రలోనే అత్యుత్తమమైన ఎన్నికల మ్యానిఫెస్టోను రూపొందించడమే కాకుండా, అంతే స్థాయిలో దానిని నూటికి నూరుశాతం అమలు చేస్తున్న తీరును ప్రశంసించారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో భాగంగా పెదకాకాని మండలం అగతవరప్పాడు గ్రామంలో నేత్ర జ్యోతి ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని స్థానిక గ్రామ పెద్దలతో కలసి అంబటి మురళీకృష్ణ ప్రారంభించారు ఈ సందర్భంగా అక్కడ జరిగిన ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వం పట్ల నమ్మకాన్ని కలిగించి, దళారీల అవసరం లేకుండా, నేరుగా వారికే లబ్ది చేకూర్చుతూ జనం గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న వైయస్ జగన్ మోహన్ రెడ్డి సుపరిపాలన గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుందన్నారు. అందుకే ఒక ఏడాదిని ఆయన పేరుతో ప్రకటించడమే కాకుండా ఏడాది పొడవునా సంక్షేమ కార్యక్రమాల పరంపరను బజరంగ్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బహుముఖ సేవా కార్యక్రమాల పరంపరగా బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరం రూపుదిద్దుకున్నదని తెలిపారు. నేత్ర జ్యోతి కార్యక్రమం ద్వారా కంటి సమస్యలతో బాధపడే వారికి ఊరట కల్పించి వారి భవితవ్యాన్ని వెలుగులతో నింపడం జరుగుతోందన్నారు. గత 11 నెలల కాలంలో 14,488 మందికి పైగా ప్రజలకు పరీక్షలు చేయించి అవసరమైన వారికి కళ్ళజోళ్ళను అందజేశామని చెప్పారు. నిపుణులైన డాక్టర్లను నాణ్యమైన పరికరాలను ఎక్కడికక్కడ ప్రజలకి అందుబాటులోకి తీసుకువచ్చి, పరీక్షలు జరిపి, తిరిగి 7 రోజుల్లో అక్కడే కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం నేత్ర జ్యోతి ప్రత్యేకత అని వివరించారు. నేత్ర జ్యోతి వైద్య శిబిరానికి రెండు రోజులు ముందుగానే అగతవరప్పాడు పరిసర ప్రాంతాల్లో బజరంగ్ సేవా విభాగం బృందం పర్యటించి ఇంటింటి ప్రచారం చేపట్టి శిబిరానికి 454 మందిని రప్పించి వారికి వైద్య పరీక్షలను దగ్గరుండి జరిపించారు. ఈ శిబిరంలో ట్రెకాన్ క్లినిక్స్, గుంటూరు వారి సహకారంతో గ్రామంలోని 76 మందికి ఫిజియోథెరఫి సేవలు అందించారు. స్థానిక స్కూలు విద్యార్థినీ, విద్యార్థులకు కూడా ప్రత్యేక సమయాన్ని కేటాయించి కంటి పరీక్షలు జరిపించారు. వృద్ధులు మహిళలు వికలాంగులను శిబిరానికి ప్రత్యేక వాహనాల ద్వారా తీసుకువచ్చి, పరీక్షలు నిర్వహించి తిరిగి పంపించడానికి ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# నౌషద్‌కి న్యాయం జరిగే వరకు టీడీపీ పోరాడుతుంది

## నసీర్ మొహమ్మద్, మౌలానా ముస్తాక్ అహ్మద్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని లాలపేటకి చెందిన నౌషాద్ ని వారి కుటుంబాన్ని నమ్మించి బాపట్ల ఎంపీ నందిగాం సురేష్ అనుచరుడు సన్నీ ఇసుక రీచ్ ఇప్పిస్తాని చెప్పి 25 లక్షల రూపాయల డబ్బును తీసుకొని మోసం చేయడంతో ఆత్మహత్యకు పాల్పడిన నౌషాద్ చికిత్స పొందుతూ మూడు రోజులుగా హాస్పటల్లో నే ఉండగా ఈ రోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్, టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షుడు మౌలానా ముస్తాక్ అహ్మద్, టిడిపి మైనార్టీ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ ఒక నౌషాద్ ఆత్మహత్యకు పాల్పడి మూడు రోజులు అవుతున్న ఇప్పటివరకు స్థానిక వైసీపీ నాయకులు గానీ అధికారులు గాని పోలీసులు గానీ ఎటువంటి దృష్టి సారించకపోవడం సిగ్గుచేటని నౌషాద్ కుటుంబానికి న్యాయం జరిగి వారి కుటుంబానికి ఆ డబ్బు అందే విధంగా న్యాయపోరాటం చేస్తామని దీనికోసం ఎంత దూరమైనా వెళ్తామని ఎంత జరుగుతున్న స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా ఏం చేస్తున్నాడని నౌషాద్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉండి వారికి ఆ డబ్బు తిరిగి ఇచ్చేవరకు టిడిపి మైనార్టీ సెల్ తరపున పోరాటం చేస్తామని తెలియజేశారు. మౌలానా ముస్తక్ మాట్లాడుతు రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన దగ్గర మైనార్టీల మీద దాడులు పెరిగాయని వర్క్ బోర్డు భూములను దోచుకుంటున్నారని ప్రశ్నించే మైనార్టీల గొంతు నొక్కే కార్యక్రమం చేయబడుతున్నారని ఎంత జరుగుతున్న వైసీపీలో ఉన్న మైనార్టీ మంత్రులు గాని ఎమ్మెల్యేలు గానీ మాట్లాడకపోవడం సిగ్గుచేటని నౌషాద్ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అబ్దుల్ గని, లాల్ వజీర్, హఫీజ్, అబ్జల్, జమీర్, సలీం, ఫరూక్, ఖాసీం వలి, ఉస్మాన్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వాస ఘాతుకానికి నిలువెత్తు నిదర్శనం జగన్ రెడ్డి

## గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** మాయ మాటలతో, అబద్ధపు హామీలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల్ని నమ్మించి అధికారంలోకి వచ్చిన మరుక్షణమే తన నిజస్వరూపారాన్ని బయటపెట్టిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి రాష్ట్ర భవిష్యత్ ను అంధకారంగా మార్చారని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. విశ్వాసఘాతుకానికి నిలువెత్తు నిదర్శనంగా జగన్ రెడ్డి వినుతికెక్కాడని విమర్శించారు. రాజధాని ఉద్యమం నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కలక్టరేట్ ఆవరణలోని తెలుగుతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి రైతులకు అండగా ఉంటామంటూ టీడీపీ, జనసేన నేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా నెరేళ్ల సురేష్ మాట్లాడుతూ రాజధాని అమరావతి చరిత్రలో 2019 డిసెంబర్17 చీకటి రోజన్నారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీలో అమరావతిని రాజధానిగా ఒప్పుకొని అధికారంలోకి రాగానే అమరావతి పై విషం కక్కిన నమ్మకద్రోహి జగన్ అంటూ విరుచుకుపడ్డారు. జగన్ రెడ్డి తన ఇల్లు కూడా రాజధానిలోనే కట్టుకుంటున్నారు అంటూ నమ్మించి వంచించిన నయవంచకులు వైసీపీ నేతలంటూ దుయ్యబట్టారు. రైతుల కన్నీరు రాష్ట్రానికి మంచిది కాదన్నారు. రైతుల త్యాగాన్ని తక్కువ చేసి మాట్లాడటం వైసీపీ నేతలకు తగదన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ మూడు రాజధానులంటూ తన కపట నాటకాన్ని అసెంబ్లీ సాక్షిగా జగన్ రెడ్డి బయటపెట్టి నాలుగేళ్లు దాటిందని విమర్శించారు. అమరావతి రైతుల గుండెకోత నుంచి పుట్టిందే రాజధాని రైతుల ఉద్యమమన్నారు. ఉద్యమాన్ని అణచివేసేందుకు జగన్ రెడ్డి అనుసరించని దాష్టీకాలు లేవన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని ఉద్యమంపై ఉక్కుపాదం మోపాలని చూసారన్నారు. మహిళ రైతులని కూడా చూడకుండా కాళ్లతో తన్నించి ఆనందపడ్డ పెద్ద శాడిస్ట్ జగన్ అంటూ ధ్వజమెత్తారు. 144 సెక్షన్, 30 యాక్ట్ ల పేరుతో రైతులపై వందల కేసులు పెట్టించిన దుర్మార్గులు వైసీపీ నేతలంటూ మండిపడ్డారు. ప్రభుత్వం ఎన్ని రకాలుగా వేధించినా ఉద్యమాన్ని కొనసాగిస్తున్న రైతులు చరిత్రలో నిలిచిపోతారన్నారు. రైతులెవరూ అధైర్య పడొద్దన్నారు. టీడీపీ, జనసేన నేతృత్వంలో ఏర్పడే ప్రభుత్వంలో వచ్చే సంవత్సరం ఈ సమయానికి రాజధాని నవ నిర్మాణాలతో వెలుగొందుతోందని ఆశాభావాన్ని ఆళ్ళ హరి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వీరమహిళ అనసూయ నగర కమిటీ సభ్యులు బండారు రవీంద్ర, మెహబూబ్ బాషా, పులిగడ్డ గోపి, బందెల నవీన్,రాధాకృష్ణ డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షర్ఫుద్దీన్, గడ్డం రోశయ్య, కొలసాని బాలకృష్ణ, దుర్గాప్రసాద్, కోలా అంజి టీడీపీ నేతలు నైజామ్ బాబు, బియ్యం శ్రీను, జిలాని, కోలా మల్లి, సుందరరావు, అంజి, మిద్దె నాగరాజు, గుర్రాల ఉమ, నందూరి స్వామి, తాడికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## అమరావతి ఉద్యమానికి నాలుగేళ్లు

**తాడికొండ మేజర్ న్యూస్:** అమరావతి మహిళలు చేస్తున్నటువంటి ఈ పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో అమరావతి రాజధాని దీక్ష శిబిరం వద్ద ఉద్యమం నాలుగు సంవత్సరములు అయిన సందర్భంగా మోకాళ్ళ మీద కూర్చుని కొంతమంది రైతులు జాతీయ జెండాలు చేతబూనిన్యాయం కావాలి అంటూ నినాదాలు చెబుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి కన్వీనర్ ధూళిపాళ్ల యేసు బాబు,రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రెటరీ బండ్ల కోటేశ్వరరావు, కాశంశెట్టి పున్నారావు,చింతల భాస్కరరావు,నూతక్కి సుబ్బారావు, నూతక్కి నాగరాజు,ఇమెల అనిల్, చింతలలంక నాంచారయ్య, రఫీ, పర్వీజ్,రెడ్డి వెంకట్రావు,షబ్బీర్, అమీర్,ధనేకుల హరిబాబు,కందుల రామారావు,పెద్ది తిరుపతిరావు, కంతేటి అంజయ్య, జొన్నలగడ్డ సదా, నీరుకొండ పెద్దబ్బాయి,జొన్నలగడ్డ చిన్న, ఇరుకులపాటి ముత్యాలు, త్రిపురనేని అప్పారావు,ఎర్ర నరసింహారావు,ఆలపాటి శీను,ఎంపరాల రమేష్ అధిక సంఖ్యలో మహిళలు,రైతులు,రైతు కూలీలు పాల్గొన్నారు.

## అమరావతి ఉద్యమానికి నాలుగేళ్లు పూర్తి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు కోసం వెలుగు కాగడాలుగా కొనసాగుతున్న అమరావతి ఉద్యమం నేటికీ 4 సం.లు పూర్తి చేసుకు న్నదని జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరావు ఆదివారం చెప్పారు. ఈ సందర్భంగా "అమరావతి పరిరక్షణ సమితి" ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జి సెంటర్లో అంబేద్కర్ కూడలి వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. జనసేన పార్టీ ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని అమరావతి ఉద్యమానికి తమ సంఘీభావం తెలిపారు.

## మహిళల అత్యాచారాలపై పరిశోధన చేసిన ప్రజ్ఞాచారి



**తెనాలిరూరల్,మేజర్ న్యూస్:** ప్రపంచ తెలుగు సాహిత్య కళా ఉత్సవాలలో భాగంగా సాహితి సంస్థ జాతీయ పరిశోధన కార్యక్రమం శనివారం నిర్వ హించారు. నేటి సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాలు, కారణాలు,పరిష్కార మార్గాలు విశ్లేషణ అను అంశంపై రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి మధుర కవి నూతక్కి అబ్రహాం కుమారుడు కవి ప్రజ్ఞాచారి పరిశోధన పత్రాలను సంస్థ పరిశోధన పర్యవేక్షకులు శ్రీనివాస వాసు దేవకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజ్ఞాచారి మాట్లాడుతూ మహి ళల పట్ల జరుగుతున్న అత్యాచారాలకు గల కారణాలను దీర్ఘంగా పరిశోధన చేయడం జరిగిందన్నారు. జాతీయ స్థాయికి ఎంపిక అవడం ఆనందంగా ఉందని నేను పడిన కష్టానికి ఫలితం లభించిందని అన్నారు.

## ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత మాది



**గుంటూరు, మేజర్ న్యూస్ :** బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 50 వ డివిజన్ శారద కాలనీ ప్రాంతం లో ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాల గురించి మిత్రులందరికీ గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతు ఈరోజు గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని 51 డివిజన్ శారద కాలంలో ఎక్కువగా మధ్యతరగతి వారు పేదలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో తిరుగుతూ ఉంటే వారి సమస్యలను మాకు తెలియజేస్తున్నారని ముఖ్యంగా ఇక్కడ ఎప్పటినుంచో ఉంటున్న ఇల్లకు పట్టాలు లేవని వారి ఎన్నో సంవత్సరాలుగా ఉంటున్న వాటికి ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరుతున్నారని స్థానిక వైసీపీ కార్పొరేటర్ ఈమధ్య కాలువలు తోముతామంటూ ఇళ్లను కాళీ చేయాలని చెప్తున్నారని ప్రస్తుతం మాకు ఇళ్ల పట్టాలు కావాలని కాలవలు తవ్వుతామంటూ ఉంటున్నా చిన్న ఇంటిని పగలగొడతామంటు న్నారని ఉంటున్న ఇంటిని పగలగొట్టకుండా చూడాలని కోరారని వారికి అండగా తెలుగుదేశం పార్టీ ఉంటుందన్నారు.

## అంగనవాడి కేంద్ర తాళాలు తీయకుండా అడ్డుకున్న జనసేన, టీడీపీ



తెనాలిరూరల్, మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరులోని ఎస్టీ కాలనీలో ఉన్న అంగనవాడి కేంద్రానికి వేసిన తాళాలను పగులగొట్టమని ప్రభుత్వ అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో గ్రామ జనసేన, తెదేపా నాయకులు ఆదివారం అడ్డుకున్నారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు నరేంద్ర మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన దగ్గర నుంచి కూల్చివేతతోనే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని రాష్ట్రంలో అభివృద్ధి లేదన్నారు.ఏదైతే అంగనవాడిలు కనీస వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారో అది నెరవేర్చాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన,తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## నేడు సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం



లాలుపురం (గ్రామీణ గుంటూరు), మేజర్ న్యూస్: గుంటూరు శివారు లాలుపురం జాతీయ రహదారి సమీపంలోని శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదూరి నాగమల్లేశ్వరరావు (మల్లి) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వామి వారికి ఉదయం పంచామృత అభిషేకం అనంతరం దివ్య కళ్యాణ వేడుకను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జిడిసిసి బ్యాంక్ చైర్మన్ లాలుపురం రాము పాల్గొంటారని వివరించారు. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణ వేడుకల్లో పాల్గొనాలని ఈ సందర్భంగా మల్లి కోరారు.

## పథకాల నిధులను దారి మళ్లిస్తున్న జగన్ ప్రభుత్వం

గుంటూరు, మేజర్ న్యూస్ : ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ నిధులను ఆయా వర్గాలకు కేటాయించకుండా జగన్ ప్రభుత్వం దారి మళ్లిస్తుం దని అఖిల భారత దళిత, గిరిజన సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంటా ప్రభుదాస్ పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం గుంటూరులోని రైల్వే ఎస్సీ, ఎస్టీ హాలులో అఖిల భారత దళిత, గిరిజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల నిధులను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రభుదాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మాది పేదల ప్రభుత్వమని చెప్పుకుంటూ వారిని మోసగిస్తున్నాడని దుయ్యబట్టారు.రానున్న ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం పేద ప్రజల ఆగ్రహాన్ని చవిచూస్తారని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి మభ్య పెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజాగ్రహానికి గురి కాకముందే సక్రమంగా అమలుకాని 28 సంక్షేమ పథకాలను తక్షణం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఎన్. బ్రహ్మయ్య, భారత్ సమాజ్ పార్టీ నాయకులు మంచాల జోసెఫ్, పిడీఎం నాయకులు డి.సుధాకర్, భీమ్ సేనా సేవా దల్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపు నీలాంబరం, నాయీ బ్రాహ్మణ జేఏసీ నాయకులు తాటికొండ నరసింహా రావు, మీగడ జాన్ బాబు, ఉగ్గం సాంబశివరావులు పాల్గొన్నారు.

## రోడ్డు పాలవుతున్న తాగునీరు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : తాగునీటి పైప్‌లైన్‌కు కాలం చెల్లి త్రాగునీరు రోడ్డు పాలవుతుంది. అవనిగడ్డ 2 వ వార్డులోని బిసి కాలని సమీపంలో కాలువ గట్టుపైన వేసిన బోరు నుండి సీతాయలంక, మండలీపురం, సింహాద్రి కాలనీలకు పంచాయితీ వారు త్రాగునీటిని సరఫరా చేస్తున్నారు. సీతాయలంక వద్ద గల కాలి బాట వంతెనపై ఐరన్ మంచినీటి పైపులను ఏర్పాటు చేయడంతో వాటికి కాలం చెల్లి తుప్పు పట్టి త్రాగు నీరు వృధాగా పోతుంది. ఈ త్రాగు నీరు వృధాగా పోవడంతో సింహాద్రి కాలనీ, మండలీపురం వాసులకు ఆదివారం త్రాగునీటి కష్టాలు ప్రారంభం అయ్యాయి. సంబంధిత అధికారులు కాలం చెల్లిన పైపులను తొలగించి నూతన పైప్‌లను వేసి మంచి నీటికి ఇబ్బంది లేకుండా చూడాలని ఆ యా కాలనీల వాసులు కోరుతున్నారు.

# ఘనంగా ఫాదర్ థామస్ 87వ జయంతి వేడుకలు





మంగళగిరి మేజర్ న్యూస్:ఆయన ఒక అనాధ రక్షకుడు,వికలాంగుల పాలిట దేవుడు,పేదలకు- పేద విద్యార్థులకు ఆప్తుడు ఇలాంటి వారందరికీ దైవ సమానులు అతనే ఫాదర్ థామస్ చిన్నప్ప.గుంటూ రు జిల్లా మంగళగిరి డాన్ బాస్కో ప్రేమ నివాస్ వ్యవస్థాపకులు, డాన్ బోస్కో విద్యాసంస్థ, డాన్ బాస్కో కృత్రిమ అవయవాల సంస్థ స్థాపకులు అయిన ఫాదర్ థామస్ చిన్నప్ప సోమ వారం ఆయన 87వ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం ఒకరోజు ముందుగానే థామస్ జయంతి వేడుకలు జరిగాయి.ఈ వేడుకలు మంగళగిరి-తాడేపల్లి నగర కార్పొరేషన్ పరిధిలో గల ఎర్రబాలెం డాన్ బాస్కో పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఫాదర్ థామస్ పుట్టినరోజు వేడుకలను ఒకరోజు ముందుగా నిర్వహించటం ఈ వేడుక ల్లో సాధ్యమైన మేరకు డాన్ బోస్కో సంస్థ నిర్వా హకులు, ది ప్రేమ నివాస్ అనాధ వికలాంగుల సంఘం,సంఘ సభ్యులు, 1991-92 బ్యాచ్ విద్యార్థులు పాల్గొని థామస్ ఫాదర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాన్ బోస్కో అనాధ వికలాంగులకు చెందిన "ది ప్రేమ్ నివాస్" కార్యాలయంలో అందరూ సమావేశం అయ్యారు. ఫాదర్ థామస్ తమ జీవితాలలో వెలుగుల నింపా రని ఈ రోజున మేము సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నామంటే ఫాదర్ థామస్ దయ అని ఆయన మాకు దేవుడు, తమ తండ్రి అని పలువురు కొనియాడారు. అలాగే డాన్ బోస్కో విద్యాలయంలో విద్య నభ్యసించిన1991-92 బ్యాచ్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొనడం జరిగింది. ఫాదర్ థామస్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనటం మా బాధ్యత అని థామస్ ఫాదర్ ఆశయాలకు అను గుణంగా ఈ రోజున "ది ప్రేమ్ నివాస్" అనాధ వికలాంగుల సంస్థ వారికి వారు అండగా నిలుస్తూ ఏ ఆదరణ లేని తమతోటి అనాధ విక లాంగులు అందరూ ఒక కుటుంబం లా జీవిస్తున్నారని సంస్థగా ఏర్పడి ఏ ఆదరణ లేని వారికి ఉపాధి కల్పిస్తూ మంచి పనులు చేస్తున్నా రని 1991-92 బ్యాచ్ లీడర్,ఒకనాటి పాఠశాల ఎస్ పి ఎల్ షేక్ హుద్యూస్ అన్నారు. "ది ప్రేమనివాస్" సేవలు ఒకనాటి ఫాదర్ థామస్ సేవలను గుర్తు చేశాయని ఆ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. "ది ప్రేమనివాస్ సంస్థ" ఇలాగే అనాధలకు వికలాం గులకు అండగా నిలవాలని ఫాదర్ థామస్ కి అత్యంత సన్నిహితులు వరప్రసాద్, రత్నాకర్ అన్నారు.అలాగే వీరిలో వరప్రసాద్ మాట్లా డుతూ ఫాదర్ థామస్ చివరి రోజుల్లో ఆయన పాస్ పోర్ట్ ఫోటో ఒకటి తనకు ఇవ్వడం జరిగిందని ఈ ఫోటోని మన అనాధ వికలాంగుల పిల్లలు అంద రికీ అందివ్వాలని చివరి మాటగా చెప్పినట్లు వర ప్రసాద్ అన్నారు.ఇందుకు డాన్ బాస్కో అనాధ శర ణాలయంలో చదువుకున్న విద్యార్థులకు,అనాధ విక లాంగులకు అందరికీ ఫాదర్ థామస్ ఫోటో ఉచితంగా ఇవ్వనున్నట్లు ది ప్రేమ్ నివాస్ అనాధ, వికలాంగుల సంస్థ సలహా దారు వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎర్ర బాలెం పరిధిలో గల "ది ప్రేమ నివాస్ సంస్థ ఆవరణ లో పాదర్ థామస్ ఫోటో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ది ప్రేమ్ నివాస్ సంస్థ ప్రెసిడెంట్ యలమంద,ట్రెజరర్ మున్నంగి శ్రీను,అడ్వైజర్ వరప్రసాద్, కోన శ్రీను, పాస్టర్ వసంత్ కుమార్,శ్రీ సాయి గణేష్ ప్రింటర్స్ వ్యవస్థాపకుడు అందె సాంబశివరావు, రచయిత,సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజా రత్నం,బిట్రా ప్రభాకర్, గుగులోత్ బాలాజీ నాయక్,దేవరకొండ రవి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యశాఖను ప్రక్షాళన చేయాలి

అవనిగడ్డ మేజర్ న్యూస్ : మత్స్యశాఖను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మత్స్యశాఖ పనితీరు నిరువేదం కల్గిస్తుందని, తక్షణమే మత్స్యశాఖను ప్రక్షాళన చేయాలని ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సంఘం ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదివారం డిమాండ్ చేశారు. ఆయన స్థానిక విలేకరులతో మత్స్య భవనం వద్ద మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వకపోవడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందచేస్తున్న అరకొర నిధులను సైతం ప్రణాళికా బద్ధంగా వినియోగించకపోవడం వలన లక్షలాది మంది మత్స్యకారుల ప్రయోజనాలకు విఘాతం కల్గుతుందన్నారు. ఐ.ఎ.ఎస్ స్థాయి అధికారి మత్స్యశాఖ కు కమిషనర్‌గా ఉన్నప్పటికి మత్స్యశాఖ పనితీరు సక్రమంగా లేదని లకనం విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రంఘ సంస్థల నుండి నిధులను రాబట్టి మత్స్యకారుల సంక్షేమానికి హెచ్చించడంలో కమిషనర్ విఫలం అయ్యారన్నారు. కమిషనరేట్‌లోని కమిషనర్ స్థాయి అధికారి నుండి అటెండర్ స్థాయి



ఉద్యోగం వరకు ప్రతి ఒక్కరిని బదిలీ చేయాలని గత నాలుగున్నర సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి మత్స్యశాఖ కు వచ్చిన నిధులు మత్స్యకారుల సంక్షేమానికి ఖర్చు చేసిన నిధుల వివరాలపై శ్వేతపత్రాన్ని మత్స్యశాఖ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మత్స్యకార సంఘ నాయకులు కర్రి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

# రాష్ట్ర మెకానిక్స్ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి





మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐదు లక్షల మంది మెకానికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర మెకానికుల సంక్షేమ సంఘం నాయకుడు, కృష్ణాజిల్లా మెకానిక్ల సంక్షేమసంఘ కార్యదర్శి కొల్లా వెంకట సుబ్బారావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మచిలీపట్నం మెకానిక్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆరవ వార్షికోత్సవం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీతో మెకానికులకు వృత్తి తగ్గిపోతుందని, ప్రభుత్వ పరంగా రుణాలు, అర్హులైన వృద్ధ మెకానిక్ లు వ పెన్షన్లు, మెకానికుల కోసం ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆయన అన్నారు. సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. సంఘ రాష్ట్ర లీగల్ అడ్వైజర్ లంకిశెట్టి బాలాజీలి మాట్లాడుతూ మెకానికులు జీవితాలు చాలా పేదరికంలో ఉన్నాయని ప్రభుత్వపరంగా చేయూత అందించాలని అన్నారు. ప్రతి మెకానిక్ కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వర్క్ షాపుల్లో 15 సంవత్సరాలలోపు పిల్లలను పనికి పెట్టుకోకూడదని అన్నారు.

ప్రతి వాహనానికి కచ్చితంగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని బాలాజీ తెలియజేశారు. అపరిచిత వ్యక్తులు వద్ద వాహనాలు కొనుగోలు చేసి ఇబ్బందులు పడవద్దని ఆయన మెకానికులకు తెలియజేశారు. మచిలీపట్నం అవనిగడ్డ బంటుమిల్లికి చెందిన మెకానిక్ లు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో కాకినాడ పవర్ ఆయిల్ లూబ్రికెట్స్ ప్రతినిధులు అజయ్ కుమార్ వీరేష్ కుమార్ రవీంద్రనాథ్ వర్ధన్ కుమార్ సంఘ కార్యదర్శి దాసరి నాగేంద్రరావు హాజరయ్యి మెకానిక్ లందరికీ ఉచితంగా ఆయిల్ పంపిణీ చేశారు. అనంతరం మెకానికల్ ఆధ్వర్యంలో కొల్ల వెంకట సుబ్బారావును గజమాలతో ఘనంగా సన్మానించారు.

# భవ్య సుందర రామ మందిరం అయోధ్య నుండి అక్షింతలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ఈ నెల 22 వ తేదీ నుండి మండలంలోని అన్నీ గ్రామాలకు భవ్య సుందర రామ మందిరం అయోధ్య నుండి పూజ చేసి వచ్చిన అక్షింతలను ఇంటింటికి పంపనున్నట్లు విశ్వ హిందు పరిషత్ అధ్యక్షులు, కార్యక్రమ అభియాస్ ప్రముఖ్ కమ్మిలి సుబ్రహ్మణేశ్వరరావు చెప్పారు. ఆదివారం సాయంత్రం పురాతన దేవాలయంగా ఉన్న లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల గీతామందిరంలో అయోధ్య భవ్య సీతారామ మందిరం నుండి వచ్చి ఉన్న సీతారాముల వారి అక్షింతలు ప్రతి హిందు గృహాలకు చేర్చేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించి సమావేశం నిర్వహించి నిర్ణయం తీసుకున్నారు. ఆర్.ఎస్.ఎస్ అనుభంధ వివిధ క్షేత్రాలనుండి వచ్చు హిందు బంధువులతో జరిగిన అయోధ్య నుండి వచ్చిన అక్షింతలు 22 వ తేది శుక్రవారం రోజున ఈ ప్రాంగణంలో ఉన్న శ్రీ కృష్ణ మందిరానికి వచ్చి స్వామి వారి అక్షింతలు తీసుకుని వారి గ్రామాల్లోని దేవాలయాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి జనవరి 1 వ తేది నుండి 10 వ తేది వరకు ప్రతి హిందు గృహానికి అక్షింతలు చేర్చాల్సిందిగా ప్రాంత సహకారదర్శి తూర్పు విభాగం భూపతిరాజు, సుబ్బరాజు చెప్పారు. కృష్ణాజిల్లా హిందు పరిషత్ ఉపాధ్యక్షులు లింగం బసవ శంకరరావు, మండల ధర్మాచార్య సంపర్గ్ ప్రముఖ్ టిటిడి మండల ధర్మాచార్యులు అన్నపరెడ్డి కృష్ణ, హిందు బంధువులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ కొత్త కార్డుల మంజూరు

(మొదటిపేజీ తరువాయి)

చేయనుంది. ఆరోగ్యశ్రీ పరిమితిని ఏకంగా రూ 25 లక్షలకు పెంచింది. ఈ నిర్ణయం అమలు కు ఇప్పటికే ప్రభుత్వం ముహూర్తం నిర్ణయించింది. ఈ కార్యక్రమం అమలుకు సంబంధించి ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రతీ ఇంటిలో ఒకరికి ఆరోగ్యశ్రీ యాప్ తప్పనిసరి చేసింది. ప్రతీ ఇంటికి వెళ్లాలని నిర్దేశించింది.

**ఆరోగ్యశ్రీ నూతన కార్డులు**

ఏపీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ అమలులో పలు నిర్ణయాలు అమలు చేస్తోంది. ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు నూతన కార్డులను మంజూరు చేయాలని నిర్ణయించిన ప్రభుత్వం ప్రతీ ఇంటికి సచివాలయ – ఆరోగ్య సిబ్బందిని పంపాలని డిసైడ్ అయింది. వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ బ్రోచర్లను పంపిణీ చేయడం, నూతన లబ్ధిదారులను గుర్తించడం, కొత్త కార్డులను ఇవ్వడంతో పాటు జగనన్న ఆరోగ్య సురక్ష గురించి అవగాహన కల్పించనున్నారు. దిశ యాప్ తరహాలో రూపొందించిన ఆరోగ్యశ్రీ యాప్‌ను కూడా ఇంటిలో ఒకరి మొబైల్ నెంబర్‌కు డౌన్‌లోడ్ చేయాల్సిఉంటుందని ప్రభుత్వం తెలిపింది. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచుతున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

**మార్గదర్శకాలు జారీ**

ఇదే సమయంలో కొత్త కార్డులనుకూడా జారీ చేయాలని నిర్ణయించింది. ఇంటింటికి వెడుతున్న సిబ్బంది వీటిపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. ఇంటి యజయాని ఇకవైసి తీసుకునే బాధ్యతను వాలంటీర్లకు అప్పగించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల గురించి కూడా వీరు ప్రచారం చేయనున్నారు. నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నేటి మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆర్‌బికె భవన్‌లలో ప్రత్యేకంగా స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు లబ్ది దారులను సమీకరించాలని ప్రభుత్వం పేర్కొంది. పరిమితి రూ 25 లక్షలకు పెంచుతున్నారు అదేవిధంగా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా పాల్గనాలని ఆదేశించింది. స్థానిక శాసనసభ్యులు 19 వ తేది ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఒకటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జనవరి 1వ తేదీ నుంచి కొనసాగించాలని, వారంలో మండలానికి ఒక వారంలో ఆరోగ్య శిభిరాలు నిర్వహించాలని ప్రభుత్వం పేర్కొంది. గ్రామాలు, వార్డుల్లో ఆరోగ్య శిభిరాలు నిర్వహించడం 6నెలల వ్యవధిలోనే పూర్తి చేయాలన్నారు. ఆరోగ్య శిబిరాలు ఏ గ్రామంలో ఏర్పాటు చేయాలనుకుంటే ఆయా గ్రామ వార్డు సచివాలయానికి మూడు రోజులు ముందు సమాచారాన్ని ప్రభుత్వం పంపనుంది. గ్రామ పంచాయతీ సెక్రటరీలు వీటి నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షించనున్నారు.

# అంతర్జాతీయ సిమ్మింగ్ పోటీలకు స్పందన విద్యార్థి యాదాల సంకీర్త్

**గన్నవరం, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ :** దివ్యాంగులు కూడా ఎవ రికి తీసిపోరని నిరూపిం చి ఈ ప్రపంచానికి స్వయంగా చాటి చెప్పి అంతర్జాతీయ సిమ్మింగ్ పోటీలలకు స్పందన మానసిక వికాస కేం ద్రం విద్యార్థి యాదాల సంకీర్త్ ఎంపిక అయినట్లు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్ మాట్లాడుతూ అంతర్జాతీయంగా స్పంద న మానసిక వికాస కేంద్రానికి మంచి పేరు ప్రతిష్ఠలు తెచ్చిన మా విద్యార్థి యాదాల సంకీర్త్ చాలా పట్టుదల ఎక్కువ ఉందని అంతకు మించి ఎదైన సాధించాలని తపనతో పాటుగా ఆత్మ విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. సంకీర్త్ 13 సంవత్సరాల వయస్సులోనే 2019,2020 సంవత్సరాల్లో వరుసుగా గుజరాత్ రాష్ట్రంలో అరేబియా సముద్రంలో ఒక కిలో మీటర్ 29 నిమిషాల్లో పూర్తి చేసాడని,2021లో చెన్నై లో 2023 లో మధ్యప్రదేశ్ జాతీయ సిమ్మింగ్ పోటీలలో పాల్గొన్నాడని వెంకట్ తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంక్తిర్తే ప్రతిభ గుర్తింపు భారతదేశంలో ఈ పోటిలకు నలుగురిని ఎంపిక చేస్తే ఆంధ్రప్రదేశ్ సంకీర్త్ ఎంపిక అవ్వడం విశేషమని,2024 జనవరి 14 నుండి 22 వరకు జరిగే బ్రెజిల్ అంతర్జాతీయ పోటీలకు సంక్షీర్త ఎంపికైనాడని. కోచ్ గా లక్ష్మణరావు వ్యవహరిస్తున్నారని ఆయన కూడా దివ్యాంగుడు కావడం ఇంకా విశేషమని వెంకట్ అన్నారు.దివ్యాంగులను ఏ రంగంలో ఉన్న వారికి ప్రోత్సాహం అందించాలని, వికలత్వం ఉందని కుంగిపోకుండా సంకీర్త్ ఆదర్శంగా తీసుకొని మందుకు వెళ్ళాలని వెంకట్ పిలుపునిచ్చారు సంకీర్త్ ఏలూరు జిల్లా అగిరిపల్లి మండలం కృష్ణవరం గ్రామానికి చెందిన జాతీయ క్రీడాకారుడు. తల్లి ప్రియ ప్రవేటు పాఠశాల టీచర్ అని, తండ్రి జేమ్స్ విజయవాడ 7వ అదనపు జిల్లా కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ఉన్నారని వెంకట్ పేర్కొన్నారు. జనవరిలో బ్రెజిల్ లో జరిగే అంతర్జాతీయ పోటీలలో విజేతగా మా విద్యార్థి సంకీర్త్ నిలవాలని భవిష్యత్తులో సివిల్ సర్వేంట్ గా ప్రజలకు మంచి సేవలు చెయ్యాలని వెంకట్ ఆకాంక్షించారు. ఎంతో పట్టుదలతో సంకీర్త్ ను ప్రోత్సహిస్తున్న కొచ్ లక్ష్మణరావు కి దివ్యాంగుడు అని ఎటువంటి పడకుండా సంకీర్త్ ను ముందుకు నడుపుతున్న తల్లిదండ్రులు జేమ్స్, ప్రియ కు వెంకట్ ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో సిమ్మింగ్ పోటీలకు బ్రెజిల్ దేశానికి వెళుతున్న సంకీర్త్ కు హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ సెక్రటరీ సంకాబత్తుల రజిత వెంకట్, గన్నవరం యం.పీ.పీ అనగాని రవి, వై.యస్ ఆర్ దివ్యాంగుల విభాగం అధ్యక్షులు కిరణ్ రాజ్ బందెల, ఉత్తరాంధ్ర దివ్యాంగుల హక్కుల సాధన సమితి అధ్యక్షులు సంకాబత్తుల హరినాథ్, డి.పిర్.టి యు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీను, అచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు వంకాయలపాటి వెంకటేశ్వర్లు, వేములపల్లి అనూరాధ,జనసేన నాయకులు గరికపాటి శివశంకర్, మండల విద్యాశాఖ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకట రత్నం ఆదూరి, గన్నవరం నియోజకవర్గం నాయకులు కొల్లా ఆనంద్ కుమార్, రక్షన్ కుమార్ ( ఎన్.ఆర్.ఐ) చదలవాడ మురళి కృష్ణ ( ఎన్ ఆర్.ఐ) కాజా విజయరాణా, వీనస్ బుక్ సెంటర్ అధినేత మోటమర్రి శేఖర్, పి.యమ్ జె ఇండస్ట్రియల్ డైరెక్టర్ కావూరి కీర్తి, ప్రత్యేక ఉపాధ్యాయ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు శ్రీనివాస రావు, సమగ్ర శిక్ష జే ఎ.సి చైర్మన్ కాశి, ఆర్థిక నిపుణులు గన్నే వెంకటరావు, సామాజిక వేత్త అద్వకేట్ ప్రజ్ఞ హైస్కూల్ డైరెక్టర్ సూరి పవన్ కుమార్, స్రవంతి హైస్కూల్ అధినేత కొమ్మినేని రామకృష్ణ, నాయకులు ఆర్నేపల్లి సింహాచలం, వీరబత్తిన జోషి ఐకాన్ ఎడ్యుకేషన్ అకాడమీ డైరెక్టర్ వీరబత్తిన అమల్ దాస్,హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఇ.సి మెంబర్ కాటం చిట్టి రవి బాబు తదితరులు అభినందనలు తెలిపారు.





## ఆరోగ్య పరిస్థితులపై ఆరా

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జనసేన జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు ఆరోగ్య పరిస్థితిపై శ్రీరామ వెల్ఫేర్ సోసైటీ కన్వినర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని నెలలుగా వైద్యశాలలో చికిత్స పొంది ఇటీవల ఇంటికి రావడంతో ఆదివారం శ్యామ్ కిషోర్ నాయుడు రాయపూడి ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని మరి కొంత కాలం బెడ్‌రెస్ట్ తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా రాయపూడిని పరామర్శించినందుకు శ్యామ్ కిషోర్ నాయుడుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్యామ్ కిషోర్ తో పాటు రేమాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు వార్డు, గ్రామ సచివాలయం వద్ద సరుకులు పంపిణీ

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రేషన్ తీసుకోని కార్డుదారుల సౌకర్యార్థం ఈనెల 18వ తేది సోమవారం కూడా మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు యండియు వాహనాన్ని సంబంధిత వార్డు, గ్రామ సచివాలయం వద్ద ఉంచి కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. పి సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ నెలకు సంబంధించి ఈ నెల రేషన్ తీసుకోని వారు 18 వ తేదీ సోమవారం మధ్యాహ్నం నుండి సంబంధిత గ్రామ,వార్డు సచివాలయం వద్ద యం.డి.యు వాహనం ద్వారా సరుకులను పొందవచ్చునని ప్రతి నెల 18 వ తేదీన మధ్యాహ్నం నుండి యం డి.యు వాహనం ద్వారా సంబంధిత గ్రామ, వార్డు సచివాలయం వద్ద నిత్యావసర సరుకులు పొందే అవకాశాన్ని కల్పించడం జరిగిందని ఈ అవకాశాన్ని కార్డుదారులు వినియోగించుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి ఎండియు ఆపరేటర్లు, వాలంటీర్లు వారికి కేటాయించిన రైస్ కార్డుదారులందరికీ రేషన్ అందేలా తహసిల్దార్లు,సహాయ పౌరసరఫరా ల అధికారులు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రేషన్ అందేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఉండవల్లి గ్రామంలో ఉద్రిక్తత..!



### అంగన్వాడి కేంద్రం తాళం పగలకొట్టటానికి సచివాలయ సిబ్బందితో వచ్చిన వీఆర్వో..

### అడ్డుకున్న అంగన్వాడీలు

**తాడేపల్లి మేజర్ న్యూస్ :** అంగన్ వాడి టీచర్ల సమస్యలు తీరేవరకు తాళాలు తీయటానికి వీలులేదని వీఆర్వో ని సచివాలయ సిబ్బందిని టిడిపి, జనసేన, సిపిఎం నాయకులతో పాటు స్థానిక గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తులు భారీగా చేరటంతో విచక్షణ రహితంగా గ్రామస్తుల్ని తాడేపల్లి పోలీసులు లాగి వేశారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొని ఉంది. వివరాలు ఇలా ఉన్నాయి. జీతాలు ఇతర సమస్యలపై గత నాలుగు రోజులుగా అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. దీక్షలు నాలుగో రోజుకు చేరుకొనడంతో అంగన్వాడీలు తమ ఆందోళనలను ఉధృతం చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం రాత్రి తాళాలు పగలగొట్టడానికి గ్రామ వి ఆర్ ఓ పోలీసుల సాయంతో అంగన్వాడి కార్యాలయం దగ్గరకు వెళ్లారు. తాళం పగలగొట్టి అంగన్వాడీ కార్యాలయం తెరవడానికి ప్రయత్నించారు.పోలీసుల చర్యతో ఉండవల్లి గ్రామస్తులు, అంగన్వాడీలు ఆందోళనను ఉధృతం చేశారు. అంగన్వాడీల సమస్యలు తిరిగే వరకు తాళాలు తెరవడానికి వీలు లేదని అంగన్వాడీలు పట్టుపట్టారు. పోలీసు చర్యలను అడ్డుకున్నారు. దీనితో అక్కడ తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.

# సామాజిక విప్లవం తెచ్చిన సంస్కర్త జగన్

## ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

## అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఓర్సు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బీసీల ఆత్మబంధువు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. అందుకే అన్ని రంగాల్లో బీసీలను ఉన్నత స్థాయికి తెచ్చేందుకు ఆయన కృషి చేస్తున్నారని తెదిపారు. ఫలితంగా బీసీలను ఆయా రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకునే రోజుల నుంచి బీసీలు రాజ్యాధికారం చేపట్టే రోజులకు చేరుకున్నారని స్పష్టం చేశారు. ఇదంతా కూడా ఒక సంఘ సంస్కర్తగా నిరంతరం బడుగు, బలహీనవర్గాల సంక్షేమం-అభివృద్ధి కోసం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ వల్లే సాధ్యమైందని ఆయన వెల్లడించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వడ్డెర కులానికి చెందిన ఓర్సు శ్రీనివాసరావు ఆదివారం బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. తన నియామకానికి కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఆలోచనా విధానానికి అనుగుణంగా పని చేయడమే కాక పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే పరమావధిగా తమ వడ్డెర కులస్తులందరినీ ఏకతాటిపైకి తెస్తానని ఓర్సు శ్రీనివాసరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, దేశంలోనే బీసీలకు రాజకీయ సాధికారత అందించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని తేల్చి చెప్పారు. దేశ చరిత్రలో ఇంత పెద్ద సంఖ్యలో బలహీనవర్గాలకు ప్రాధాన్యం ఇచ్చిన సందర్భాలు ఎప్పుడూ, ఎక్కడా లేవని స్పష్టం చేశారు. కింది స్థాయిలో ఉన్న గ్రామ పంచాయతీల వార్డు సభ్యుల నుంచి శాసన సభాపతి వరకూ, రాజ్యసభ సభ్యుల వరకూ ఎంతో మందికి రాజ్యాధికారం దక్కిందంటే అది బీసీల పక్షపాతి అయిన వైయస్ జగన్ పుణ్యమేనని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన కులాలకు వెన్నెముకగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఏలూరులో జరిపిన బీసీ గర్జన సందర్భంగా బీసీల అభ్యున్నతికి తీసుకున్న పలు కీలకమైన నిర్ణయాలను అధికారంలోకి వచ్చిన తర్వాత తూచ తప్పకుండా అమలు చేసిన ప్రభుత్వం ఇదేనని ఆయన వివరించారు. తన పాదయాత్ర ద్వారా బీసీల ఆర్థిక స్థితిగతులు, విద్యా ప్రమాణాలు, సాంఘిక పరిస్థితులను పూర్తిగా అధ్యయనం చేసిన జగన్ తాను ముఖ్యమంత్రి అయిన వెంటనే బీసీల జీవితాల్లో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చారని కితాబిచ్చారు. బీసీలంటే సమాజంలో బ్యాక్ వర్డ్ కులాలు కాదనీ... సమాజానికి బ్యాక్ బోన్ వర్గాలు అని నిరూపించి, వారి అభ్యున్నతికి బంగారు బాటలు వేసిన వైయస్ జగన్‌కు బహుజనులంతా అండగా నిలవాలని, రానున్న ఎన్నికల్లో మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆశీర్వదించాలని లేళ్ళ అప్పిరెడ్డి బీసీ లోకానికి పిలుపునిచ్చారు.



## కనీస వేతనం రూ.26వేలు చేయాలి

**తెనాలి, మేజర్ న్యూస్:** అంగన్వాడీలు తాము చేపటట్టిన ఆందోళన 6వ రోజు మోకాళ్ళ మీద నిలబడి ఆందోళన చేపట్టారు. ఆదివారం కొల్లిపరలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. కనీసవేతనం రూ. 26వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్‌లు ఇవ్వాలని కోరారు. సెంటర్ లకు తాళాలు పగలు కొట్టే పనులు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మలజ్యోతి, సువర్ణ లత, భూషణ్ కుమారి, శ్రీలక్ష్మి, శివపార్వతీ కృష్ణ వేణీ శ్రీదేవి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లేశ్వరస్వామి సన్నిధిలో సహస్ర చండీ మహారుద్ర మహాయాగాలు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధిలో విష్ణుభట్ల ఆంజనేయచయనులు, తెనాలి వారి పర్యవేక్షణలో బుధవారము నుండి శుక్రవారము వరకు జరుగు శ్రీ కోటి లలితానామ జప యజ్ఞ పూర్వక ఏకాథ కుండాత్మక సప్తమ సహస్ర చండీ మహారుద్ర నవగ్రహ లక్ష్మీ గణపతి మహాయాగము 3వ రోజు ఆదివారము చండీ హోమములు, రుద్ర హోమములు తదితర పూజలు వేదపండితులు అత్యంత శాస్త్రోక్తముగా నిర్వహించారు. 3వ రోజు ఆదివారము ఉదయం నుండి చండీ హోమములు, రుద్ర హోమములు, నవగ్రహ హోమములు, శ్రీ చక్రార్చన, వేదపారాయణములు, బాలపూజలు, సువాసినీ పూజలు, జపములు సాయంత్రం గం. 5.00 నుండి హోమములు, హారతి, మంత్రపుష్పము, చతుర్వేద స్వస్తి దేవస్థానమునకు విచ్చేసిన భక్తులు చండీ హోమ పూజలను భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. 4వ రోజు సోమవారము ఉదయం గం. 8.00 నుండి మంటప దేవతా హోమ ములు, వేదపారాయణాలు, చండీ సప్తశతీ హోమాలు, రుద్ర హోమాలు, నవగ్రహ హోమాలు, సూర్య నమస్కారాలు, శ్రీ చక్రార్చన, బాల పూజలు, సువాసినీ పూజలు, జపములు సా. గం. 4.00 నుండి విశేష హోమములు, వేదసభ, విశేష వేదస్వస్తి, ఘనస్వస్తి, హారతి, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగము జరుగునని విష్ణుభట్ల ఆంజనేయచయ నులు తెలిపారు.

ప్రతి రోజు ఉదయం గం. 8.00 మధ్యాహ్నం వరకు తిరిగి సాయంత్రం గం. 4.00ల నుండి చండీ పారాయణ, చండీహోమము, వనదుర్గా పారాయణ, వేదపారాయణ, లక్ష్మీగణపతి మహామంత్ర జపానుష్టానములు, శ్రీ రుద్ర పారాయణములు, లలితా సహస్ర నామపారాయణములు, సూర్యనమస్కారములు, అనేక ధార్మిక కార్యక్రమములు జరుగునని, కావున కార్యక్రమములో విశేషముగా భక్తులు పాల్గొన్ని తీర్థ ప్రసాదములు స్వీకరించి జగన్మాతయొక్క అనుగ్రహమునకు పాత్రులు కావలసినదిగా ఆలయ సహాయకమిషనరు యన్.శ్రీనివాసరెడ్డి, పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

### పిన్నమనేని కోటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# పేదలకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ





**నందివాడ మేజర్ న్యూస్:** నందివాడ మండలం తమిరిశ గ్రామంలోని ఉమా స్పిన్ టెక్స్ ప్రాంగణంలో పిన్నమనేని కోటేశ్వరరావు ఎడ్యుకేషన్, మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన ఐ క్యాంపులో నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో అవసరమైన వారికి ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి ఆధ్వర్యంలో కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల అవసరాన్ని గుర్తించి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్వహించిన వైద్య శిబిరంలో 7వందల మంది పాల్గొని నేత్ర వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు పిన్నమనేని బాబ్జి తెలియజేశారు. కంటి పరీక్షల్లో పాల్గొన్న వారిలో అవసరమైన 5 వందల మందికి ఆదివారం కళ్ళజోళ్ళు పంపిణీ చేశామని, శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి కూడా పిన్నమనేని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా చికిత్సలు చేయిస్తామని బాబ్జి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రానున్న కాలంలో రూరల్ ప్రాంతాల్లోని ప్రజలకు మంచి చేసేలా పిన్నమనేని కోటేశ్వరరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ విభాగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు తెలియజేశారు. అనంతరం కళ్ళజోళ్ళ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు డాక్టర్ పిన్నమనేని శ్రీరామ కృష్ణ ప్రసాద్, నేత్ర వైద్యులు డాక్టర్ షరీఫ్ నందివాడ మండల ప్రముఖులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**గన్నవరం, డిసెంబర్ 17, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ 2024 క్యాలెండర్‌ను నియోజకవర్గ ఇన్ ఛార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఆవిష్కరించారు. బాపులపాడు మండల యూత్ కూచిపూడి రత్నకిశోర్ ఆధ్వర్యంలో "మన గన్నవరం-మన యార్లగడ్డ" నూతన క్యాలెండర్‌ను రూపొందించారు. ఈసందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలకు క్రిస్మస్, నూతన సంవత్సర శుభాకాంక్షలను యార్లగడ్డ తెలియజేశారు. నూతన సంవత్సరం, క్రిస్మస్ ప్రతిఒక్కరి కుటుంబాలలో వెలుగులు నింపాలని వెంకట్రావు ఆకాంక్షించారు. కార్యక్రమం లో మండల యువత పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు



**కంచికచర్ల డిసెంబర్ 17 మేజర్ న్యూస్ :** పెన్షనర్స్ డే సందర్భంగా నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు విశ్రాంత ఉద్యోగులను సత్కరించారు స్థానిక ఎన్జీవో సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన అఖిలభారత పెన్షనర్స్ దినోత్సవ వేడుకలలో శాసనసభ్యులు పాల్గొన్నారు ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను మొండితోక ఆవిష్కరించారు. అనంతరం విశ్రాంత ఉద్యోగులు జగన్మోహన్రావును శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రయాన్నిక దీక్షతో సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు



**తాడికొండ మేజర్ న్యూస్:** తాడికొండ భవాని పీఠం ఆధ్వర్యంలో తాడికొండ శివారు బడే పురం కొండ దిగువన గల భవాని క్షేత్రంలో తాడికొండ భవానిపీఠం ఆధ్వర్యంలో త్రయాన్నిక దీక్షతో సుబ్రహ్మణ్య షష్టి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి. మొదటి రోజు అయిన ఆదివారం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి తాడికొండకు చెందిన శ్రీ నాగయ్య ధర్మపతి నాగమణి లు పెళ్ళి కుమారుడు గాను, శ్రీ వల్లి అమ్మవారిని మాజేటి బ్రదర్స్ విజయకుమార్, వీరాంజనేయ ప్రసాదులు, శ్రీ దేవసేన అమ్మవారిని జానకిరామయ్య పార్వతిలు పెళ్లి కుమార్తెలుగాను వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా విశేష కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భవాని పీఠ వ్యవస్థాపకులు శర్మ దంపతులు, కోశాధికారి సుభాషిణి దినేష్, ప్రముఖ వ్యాపారవేత్తలు ముత్యాలరావు ధర్మపత్ని కాజలక్ష్మిలు, కోటేశ్వరి, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. చివరిగా అన్నప్రసాద వితరణ జరిగింది.

## టీడీపీ 45వ డివిజన్ కార్యాలయం ప్రారభోత్సవం




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ముత్యాల రెడ్డి నగర్ 9వ లైన్ స్టేట్ బ్యాంకు ఏటీఎం ఎదురు డివిజన్ అధ్యక్షులు వడ్లమూడి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో 45వ డివిజన్ నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంను ప్రారంభించిన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) ఆదివారం ప్రారంభించారు. రాబోయే ఎన్నికలే లక్ష్యంగా తాము ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఒక నియంతపై పోరాటంలో ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సోదరులు అండగా నిలవాలని కోవెలమూడి రవీంద్ర కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేని కోటేశ్వరరావు, కంచర్ల శివ రామయ్య, దామంచర్ల శ్రీనివాస్, బెజవాడ కృష్ణారెడ్డి, దుడికి సాంబయ్య, మహమ్మద్ రఫీ, నెల్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు.